క్లుప్తంగా

## కొడమంచిలిలో సీసీ రోడ్ల నిర్మాణాలకు శ్రీకారం

పెనుగొండ: కొడమంచిలి చినపేట, సుబ్బారాయుడు గుడి వీధి, సచివాలయం వీధి, జక్కంశెట్టి వారి పాలెం, బండి వారి పాలెం, చింతల తోటల్లో సీసీ రోడ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టినట్లు ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ తెలిపారు. మంగళవారం ఆయా ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. గత ప్రభుత్వ కాలంలో శెట్టి బలిజలను రాజకీయంగా వాడుకొని వదిలివేశారన్నారు. ప్రభుత్వ పరంగా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అయితే కొంతమంది టీడీపీ నాయకులు ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని వారు ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరక్టరు జక్కంశెట్టి వెంకటేశ్వరరావు, సచివాలయ కన్వీనరు జక్కంశెట్టి వెంకటేశ్వరరావు, బాలం నాగేశ్వరరావు, గుత్తుల సత్తిపండు, నాగరాజు పాల్గొన్నారు.

## నూతన లబ్ధిదారులకు పింఛన్ అందజేత

పెనుమంట్ర: మండలంలోని నెగ్గిపూడి గ్రామ పంచాయితీలో మంగళవారం కొత్తగా మంజూరైన 20 మంది లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ మామిడిశెట్టి ధనలక్ష్మి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా పింఛన్లు మంజూరు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వెలగలేరు సొసైటీ అధ్యక్షులు అల్లం భాస్కరరెడ్డి, ఉపసర్పంచ్ అల్లం సాయిరెడ్డి, వార్డు సభ్యులు గుత్తుల సాల్మన్‌రాజ, కొవ్వూరి సీత,కీర్తి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సీపీ యువజన విభాగం సమావేశం

మొగల్తూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు యువజన విభాగం అధ్యక్షులు కృషి చేయాలని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు కోరారు. మంగళవారం స్థానిక వెంకటేశ్వర కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన యువజన విభాగం ఆత్మీయ సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మండలంలోని 17 గ్రామాలకు చెందిన యువజన విభాగం అధ్యక్షులను ప్రకటించారు. మండల యూత్ అధ్యక్షుడుగా శేరేపాలేనికి చెందిన వేగి బాబి, మొగల్తూరు యూత్ అధ్యక్షుడిగా దూసనపూడి దొరబాబు, కెపిపాలెం నార్త్ అధ్యక్షుడిగా ముక్కు దుర్గారావు, కేపీ పాలెం సౌత్ అధ్యక్షుడిగా లక్కవరపు ఏలియా, పేరుపాలెం నార్త్ అధ్యక్షుడిగా పిడకాల రమేష్, పేరుపాలెం సౌత్‌కు కారాని కిషోర్, రామన్నపాలెం కడలి బాబులు, శేరేపాలెం చింతపల్లి నాగరాజు, కొత్తపాలెం తోట మధుబాబు, మోడి కందుల వెంకన్న, ముత్యాలపల్లి తిరుమాని సోమరాజు, వారతిప్ప నరేంద్ర, కొత్తోట మైలా మహేష్, కాళీపట్నం తూర్పు బాలం దాసు, కాళీపట్నం పడమర పీతాని ఏసు, కోమటితిప్ప కొల్లాటి సురేష్, పాతపాడు తిరుమాని శ్రీనివాస్, జగన్నాథపురం మజ్జి వెంకట రామిరెడ్డిలను నియమించారు.

## పాలకొల్లులో శ్రీవారి కల్యాణం నిర్వహించాలి

పాలకొల్లు అర్బన్: పంచారామ క్షేత్రమైన పాలకొల్లులో తిరుమల శ్రీవారి కల్యాణోత్సవాలు నిర్వహించాలని టీటీడీ బోర్డు చైర్మన్ భూమన కరుణాకరరెడ్డికి టీటీడీ బోర్డు పాలకమండలి సభ్యులు మేకా శేషుబాబు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు తిరుమల నుంచి మేకా శేషుబాబు మంగళవారం స్థానిక విలేకరులకు ఒక ప్రకటన విడుదల చేశారు. తిరుమలలో అన్నమయ్య భవనంలో నిర్వహించిన టీటీడీ పాలకమండలి తొలి సమావేశంలో ఈ ప్రతిపాదన చేసినట్లు తెలిపారు. ఉభయ గోదావరి జిల్లాల గోవిందమాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాలు పాలకొల్లులో అతివైభవంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ సారి ఉత్సవాలను టీటీడీ ద్వారా నిర్వహించి పాలకొల్లు భక్తులకు స్వామివారి ఉత్సవ మూర్తులను వీక్షించే అవకాశం కల్పించాలని కోరినట్లు తెలిపారు.





# జ్ఞాన జ్యోతులు వెలిగించేవారు గురువులు

గుడాల శ్రీహరి గోపాలరావు



పాలకొల్లు అర్బన్: యాళ్లవానిగరువులో ఉపాధ్యాయులను సత్కరిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)



నరసాపురం రూరల్: అవార్డులు అందుకున్న అధ్యాపకులతో చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు



పెనుగొండ: ఆచంటలో ఉపాధ్యాయులను సత్కరిస్తున్న మానవత సభ్యులు



పెనుమంట్ర: మార్టేరులో ఉత్తమ గురువులను సన్మానిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి



యలమంచిలి: కొంతేరు హైస్కూల్లో విశ్రాంత అధ్యాపక దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పాలకొల్లు అర్బన్: అందకారమనే చీకటిని తొలగించి జ్ఞానమనే జ్యోతులు వెలిగించేవారు గురువులని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు మండలం యాళ్లవానిగరువు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా గుడాల సర్వేపల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్, ఉన్నమట్ల చిన్నయ్యను గోపి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో దెందులూరు పార్టీ పరిశీలకులు యడ్ల తాతాజీ, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ సాలా నరసయ్య, పార్టీ నాయకులు నక్కా ఇర్మియారాజు, రామాంజుల పెదమధు, నేతల నారాయణమూర్తి, ముద్దాడ గణేష్ భవాని, యలకల రంగ, మద్దా చంద్రకళ, పైలా రాజేశ్వరి పాల్గొన్నారు.

**నరసాపురంలో..**

నరసాపురం రూరల్: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పట్టణంలోని మిషన్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చీఫ్‌విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు తొలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ సర్వేపల్లి జీవిత విశేషాలను పంచుకున్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పలువురు ఉపాధ్యాయులను ఆయన సన్మానించి మెమెంటోలు, ప్రశంసా పత్రాలను అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఎంఈఓ పి.పుష్పరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

**ఇష్టపడి చదవాలి**

విద్యార్థులు క్రమశిక్షణతో ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరాలని ప్రముఖ రచయిత, మోటివేటర్ యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీసూర్య కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గత సంవత్సరం జేఈఈ, ఎంసెట్‌లలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు యండమూరి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఘంటశాల బ్రహ్మజీ, పేరాల మోహన్, రాయుడు లక్ష్మణ్ పాల్గొన్నారు. స్థానిక తెలగా కళ్యాణ మండపంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాయల్‌క్లబ్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ, పోలిశెట్టి రఘురామారావు లు మాట్లాడుతూ గురువు స్థానం ఎంతో ఉన్నతమైనదన్నారు. కార్యక్రమంలో సింగపూరల్‌లోని ఇస్కాన్ టెంపుల్ గీతా ప్రచారకులు, శ్రీమాన్ దీనాదాస్ గురుజీ భగవద్గీత ఆవశ్యకతను గురించి వివరించారు. బీజీబీఎస్ మహిళా కళాశాలలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవాల్లో ప్రిన్సిపాల్ సి.నీరజ మాట్లాడుతూ జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకునే దిశగా విద్యార్థులు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు

**ఆచంటలో..**

పెనుగొండ: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆచంట మానవత ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. విశ్రాంత ఉపాధ్యాయులు గాజుల సత్యనారాయణ, చదలవాడ రామారావు, ఆంద్రు విజయకృష్ణ, కుసుమే ధర్మాంగధరరావు, మానేపల్లి వెంకటేశ్వరరావు, విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు చోడగిరి బాలయ్య, ఉషారాణి, జ్యోతిక రాణీలను సత్కరించారు. కార్యక్రమంలో మానవత సీనియర్ సభ్యులు కొల్లేపర వెంకన్నబాబు, అధ్యక్షుడు శివన్నారాయణ సతీష్ కుమార్, కార్యదర్శి బొక్కా రామకృష్ణ, కోశాధికారి నిమ్మకాయల గంగారావు తదితరులు పాల్గొన్నారు.

**పెనుగొండలో**

స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఎస్. శ్రీనివాస్ దొర ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన నాడు–నేడు నోడల్ అధికారి ఎ.గణేశ్వరరావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓలు డి.శుభాకరరావు, పి.రామకృష్ణ, సీనియర్ ఉపాధ్యాయులు భూపతిరాజు జవహర్‌లాల్ రాజు, బీవీ గుప్తా, ఎస్వీ ఎస్‌కేఎస్ రామలింగేశ్వరావు పాల్గొన్నారు. పెనుగొండ ఎస్వీకేపీ అండ్ పితాని వెంకన్న జూనియర్ కళాశాలలో కళాశాల అధ్యాపకులు రూపవల్లి, సయ్యద్ మీరా షరీఫ్, పి.సునీల్, ఐ.ఏసు రాజులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కొల్లి వెంకట రామ సూర్యనారాయణ, కేవీ రమణమూర్తి, ఎస్.బాలచంద్రుడు, జీవీవీ సుబ్బారావు, పి సత్య శ్రీనివాస్, కె.సోనీ కుమారి, జి.దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

**పెనుమంట్రలో..**

పెనుమంట్ర: విద్యార్థులకు విద్యను అందించడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా గురుతర బాధ్యతలు తీసుకోవాలని పెనుమంట్ర జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి అన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా మంగళవారం మానవత సంస్థ ఆధ్వర్యంలో మార్టేరు రోటరీ భవనంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన మండలంలోని ఐగురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మార్టేరు ఎంపీటీసీ గుడిమెట్ల లక్ష్మణరెడ్డి, సొసైటీ అధ్యక్షులు అల్లం భాస్కరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నమట్ల మునిబాబు, పోడూరు ఎంఈఓ గాదె సూర్యనారాయణ, రిటైర్డు తహసీల్దార్ చిర్ల సూర్యనారాయణరెడ్డి, కె.సత్యనారాయణమూర్తి, మానవతా సభ్యులు వి శ్రీనివాసరావు, బండి ప్రసాద్, ఎస్ మురళీకృష్ణ, సీఎస్ రెడ్డి, కర్రి కృష్ణారెడ్డి, డీజే దుర్గారావు, పాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులు సత్తి విజయకుమారి, ఎ.వెంకటేశ్వరరావు, వి.ప్రభుదాసు, కొనకళ్ల సుజాత, సీహెచ్ రామకృష్ణలను ఘనంగా సన్మానించారు.

**నలుగురు ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డులు.**

గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని పెనుమంట్ర మండలానికి చెందిన నలుగురు ఉపాధ్యాయులు మంగళవారం మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి చేతులు మీదుగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. నెగ్గిపూడి, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్‌వీవీ వాణి, జిల్లాస్థాయి టాప్–10 అవార్డు అందుకోగా, బ్రాహ్మణచెర్వు రెగ్యులర్ పాఠశాల ఉపాధ్యాయుడు ఎ.కాశీవిశ్వనాథ, ఓడూరు యూపీ పాఠశాల ఉపాధ్యాయురాలు సత్తి విజయకుమారి, సత్యవరం యూపీ పాఠశాల ఉపాధ్యాయుడు ఎస్.రామకృష్ణలు జిల్లాస్థాయి అవార్డును అందుకున్నారు.

### ఉపాధ్యాయుడు దిక్సూచి

యలమంచిలి: ఉపాధ్యాయుడు సమాజానికి దిక్సూచి వంటివాడని కొంతేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దిగమర్తి రాంబాబు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం పాఠశాలలో విశ్రాంత అధ్యాపకులు నిమ్మకాయల సత్యనారాయణ, నాగమణి దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ తల్లి, తండ్రి తరువాత సమాజంలో ఆ స్థాయి గౌరవం పొందేది ఉపాధ్యాయుడు మాత్రమే అన్నారు. కార్యక్రమంలో స్కూల్ స్టాఫ్ సెక్రటరీ కొమ్ముల మోహన మురళీకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ



ఆచంటలో ఓట్ల చేర్పులు, మార్పులు రిజిస్టర్లు పరిశీలిస్తున్న జేసీ రామ్ సుందర్ రెడ్డి

పెనుగొండ: ఓటర్ల సవరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.రామ్ సుందర్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆచంట తహసీల్దార్ కార్యాలయంలో ఆచంట, పోడూరు, పెనుగొండ, పెనుమంట్ర మండలాల నియోజకవర్గ ఈఆర్వో, తహసీల్దారు, బీఎల్వోలతో ఓటర్ల చేర్పులు, మార్పులు జాబితాపై సమావేశం నిర్వహించి, ఆయా రిజిస్టర్లను పరిశీలించారు. 1500 ఓటర్ల కన్నా ఎక్కువ మంది ఓటర్లు ఉన్న పోలింగ్ స్టేషన్ పరిధిలో కొత్త పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాల వారీగా పోలింగ్ కేంద్రాలు పునర్విభనజన ప్రక్రియ అత్యంత పకడ్బందీగా చేయాలని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో 186 పోలింగ్ స్టేషన్లు క్షేత్రస్థాయిలో మరోసారి తనిఖీ చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారు. ఒక కుటుంబంలో 10 ఓట్లు మించి ఉంటే మరోసారి తనిఖీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఈఆర్వో డ్వామా పీడీ ఎస్‌టీవీ రాజేశ్వరరావు, తహసీల్దార్లు ఎస్‌వీ సుబ్రహ్మణ్యం, ఆర్‌వీ కృష్ణారావు, ఎస్.గురుమూర్తి రెడ్డి, డి.అశోక్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం



24వ వార్డులో మురుగునీరు నిలిచి ఉన్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు

పాలకొల్లు అర్బన్: సమస్యలపై స్పందించి తక్షణ చర్యలు తీసుకోవడమే తన లక్ష్యమని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు పట్టణంలోని 24వ వార్డు బేతేలు ప్రార్థనా మందిరం రోడ్డు, మురుగు డ్రెయిన్, లజపతిరాయపేట మురుగు డ్రెయిన్లను మంగళవారం గోపి పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డు మహిళలు గోపికి సమస్యలు వివరించారు. మురుగునీరు లాగడం లేదని, అలాగే పారిశుద్ధ్య కార్మికులు ఈ వీధిలోకి రావడం లేదని గోపి దృష్టికి తీసుకువచ్చారు. మురుగునీరు రోడ్డుపై నిలిచిపోవడంతో నడవలేకపోతున్నామని, దోమలు బెడదతో, జ్వరాలతో బాధపడుతున్నామని గోపి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యపై గోపి శానిటరీ సూపర్‌వైజర్, మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. మురుగు డ్రెయిన్ మరమ్మతులకు రూ.9.55 లక్షలు మునిసిపల్ సాధారణ నిధులు మంజూరయ్యాయని, టెండర్లు దశలో ఉన్నట్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్ చేరుగొండి లాజరస్ వివరించారు. పారిశుద్ధ్య కార్మికులతో డ్రెయిన్‌లో సిల్టు తొలగిస్తామన్నారు. అనంతరం అన్నపూర్ణ క్యాంటీన్ ఎదురుగా సుమారు రూ.13 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను గోపి పరిశీలించారు. ఆయన వెంట చింతలపూడి, దెందులూరు పార్టీ పరిశీలకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, వార్డు ఇన్‌చార్జ్ ఉప్పె పండుబాబు, వార్డు నాయకులు షేక్ వలీ, పాలపర్తి కృపనాథ్, నీలంశెట్టి సత్యప్రసాద్, నేదురుమల్లి మధుసూదనరావు, నంది బాబి తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డిపట్ల సర్పంచ్‌గా ప్రమీల కుమారి



ప్రమీల కుమారిని అభినందిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

యలమంచిలి: దొడ్డిపట్ల సర్పంచ్‌గా చెల్లుబోయిన ప్రమీల కుమారి మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. 2021లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఆమె భర్త చెల్లుబోయిన నరసింహారావు (పండు) వైఎస్సార్ సీపీ తరఫున సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. సర్పంచ్‌గా ఎన్నికైన ఏడాది కాలానికే పండు అనారోగ్యంతో మరణించారు. ఇటీవల ఉప ఎన్నికలు నిర్వహించగా గ్రామస్తులంతా పండు భార్య ప్రమీలకుమారిని సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో రిటర్నింగ్ ఆఫీసర్ వర్ధనపు వెంకటేశ్వరరావు మంగళవారం ఆమెతో ప్రమాణస్వీకారం చేయించి బాధ్యతలు అప్పగించారు.

**సర్పంచ్‌కు అభినందనల వెల్లువ**

దొడ్డిపట్ల సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన చెల్లుబోయిన ప్రమీల కుమారిని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) వైఎస్సార్ సీపీ చింతలపూడి, దెందులూరు నియోజకవర్గాల పరిశీలకులు గుణ్ణం నాగబాబు యడ్ల తాతాజీ, జేసీఎస్ మండల కన్వీనర్ ఓదూరి భాస్కరరావు, ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, వైస్ ఎంపీపీ కొప్పాడి శ్రీనుబాబు, వైఎస్సార్ సీపీ జిల్లా సమన్వయ కమిటీ సభ్యుడు బోనం బులివెంకన్న, సర్పంచ్‌ల చాంబర్ మండల అధ్యక్షుడు వల్లభు సాయి వెంకట నరసింహారావు, సర్పంచ్‌లు చిలుకూరి సుబ్బారావు, కామిశెట్టి సాయిబాబు, ఉచ్చుల స్టాలిన్, కల్యాణం గంగాధరరావు, రావూరి వెంకట కోటి మురళీకృష్ణ పాల్గొన్నారు.

## నేడు శేషుబాబుకు సత్కారం

పాలకొల్లు అర్బన్: తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యునిగా పదవీ బాధ్యతలు స్వీకరించి బుధవారం పాలకొల్లు విచ్చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబుకి వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలకనున్నారు. పూలపల్లి డాక్టర్ వైఎస్సార్ జంక్షన్ నుంచి మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కన్వీనర్ ఎం.మైఖేల్‌రాజు, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు తెలిపారు. పట్టణ వీధుల్లో ర్యాలీ అనంతరం లయన్స్ కమ్యూనిటీ హాలులో సాయంత్రం 5 గంటలకు అభినందన సభ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## 15లోగా ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలి

పోడూరు: మండలంలోని రైతులు ఈ నెల 15వ తేదీలోగా రైతుభరోసా కేంద్రాల్లో సంప్రదించి ఈ–క్రాప్ నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి జి.సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటనలో విడుదల చేశారు. అలాగే అన్ని రైతుభరోసా కేంద్రాల్లోనూ రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహం

యలమంచిలి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఉత్తమ విద్యార్థులకు కళాశాల అభివృద్ధి కమిటీ ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ తాళ్లూరి సూర్యప్రసాద్ అన్నారు. గతేడాది 2021–23) ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మంగళవారం ఆయన ధ్రువపత్రం, నగదు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీసీలో 929 మార్కులు సాధించిన శనగల రజని, బైపీసీలో 879 మార్కులు సాధించిన తిరుమాని హర్షితలకు ఎన్ఆర్ఐ డాక్టర్ తాళ్లూరి సీతాదేవి (అమెరికా) తన తండ్రి తాళ్లూరి వెంకట నారాయణ జ్ఞాపకార్థం చెరో రూ.25 వేలు నగదు అందజేశారు. ఈ విద్యార్థులు ఇప్పటి నుంచి తమ చదువు పూర్తయ్యే వరకు 60 శాతం పైబడి మార్కులు సాధిస్తే రూ.25 వేల స్కాలర్‌షిప్ కొనసాగిస్తానని ఆమె హామీనిచ్చారు. సీఈసీలో 894 మార్కులు సాధించిన పెదపాటి కిరణ్మయికి తాళ్లూరి లీలా భాస్కర నారాయణరావు జ్ఞాపకార్థం వారి ముగ్గురు కుమారులు రూ.25 వేలు అందజేశారు.